ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 28-08-2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన హత్యాచారం, దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, జరిగినది చాలు ఇకపై ఇటువంటివి జరగకూడదు అని – అందరూ సమిష్టిగా చెప్పాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు నిచ్చారు.
2. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద తెలంగాణలో జహీరాబాద్ తో సహా 12 నూతన గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది
3. దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.
4. కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం - దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక శాఖ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీ అన్నారు.

ప్రెజ్-కోల్‌కతా సంఘటన

కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన హత్యా రం, దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రజలందరూ సమిష్టిగా చెప్పాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపు నిచ్చారు. మహిళలపై ఇటీవలి కాలంలో జరుగుతున్న నేరాల అసలు కారణాలను కనుగొనేందుకు కు నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవాలని రాష్ట్రపతి అన్నారు. కోల్‌కతాలో విద్యార్థులు, వైద్యులు , ప్రజలు నిరసనలు తెలుపుతున్నప్పటికీ ఇతర చోట్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయని ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేసారు. బాధితుల్లో పసి పిల్లలు, మైనర్ బాలికలు కూడా ఉన్నారని చెప్తూ... వారిపై ఇలాంటి అఘాయిత్యాలు జరగడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదని అన్నారు. రాజ్యాంగం మహిళలతో సహా అందరికీ సమానత్వాన్ని కల్పించిందని, అది ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు ఆదర్శంగా ఉందని అన్నారు. ఎన్ ఎస్ డి

కేబినేట్

దేశ పారిశ్రామిక చిత్రపటాన్ని మార్చి వేసే ఉద్దేశంతో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద తెలంగాణలో జహీరాబాద్ తో సహా 12 నూతన గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యూ

ఢిల్లీలో ఈరోజు కేబినేట్ సమావేశం తరువాత కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పారిశ్రామి క ప్రాంతాలలో ఉమ్మడి అంచనా పెట్టుబడి, 28 వేల 602 కోట్ల రూపాయలని చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. ఎన్ ఎస్ డి

కిషన్ రెడ్డి

తెలంగాణలోని జహీరాబాద్‌కు ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ కు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుంది. PN

REV. క్యాబినెట్ - FM

234 కొత్త నగరాల్లో 30 ప్రైవేట్ ఎఫ్ఎం ఛానెళ్ళ కోసం ఈ-వేలం నిర్వహించే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మాతృభాషలో స్థానిక ప్రసారాలు పెంచడం, కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశం. సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఎఫ్ఎమ్ రేడియోను ఇప్పటి వరకు ప్రసారాలు లేని టైర్ 2 , టైర్ 3 నగరాలకు కూడా తీసుకువెళుతుందని

చెప్పారు.   ఈ - వేలం అంచనా  ధర 784 కోట్ల రూపాయలుగా ఉంది.  దీని కింద ఉత్తరప్రదేశ్‌లో 32, ఆంధ్రప్రదేశ్‌లో 22, మధ్యప్రదేశ్‌లో 20, రాజస్థాన్‌లో 19, బీహార్‌లో 18,  పశ్చిమ బెంగాల్‌లో 13, ఆరు ప్రైవేట్ ఎఫ్ఎం ఛానెల్‌లను వేలం వేస్తారు.

ఎస్ ఎస్ డి

బంగాల్ లో  ఈరోజు  బిజేపి చేపట్టిన బంద్ కు మిశ్రమ స్పందన లభించింది.
కలకత్తాలో  రాకపోకలు మందగించగా  దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు  తెరిచే ఉన్నాయి.
ప్రయివేటు కారులు, టాక్సీలు, బస్సులు  తక్కువ సంఖ్యలో   రోడ్లపైకి వచ్చాయి.
పలుచోట్ల  ఆందోళనల్లో పాల్గొన్న బిజేపి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**REV. GADKARI- ROAD SAFETY**

దేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు.   ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకునేందుకు రోడ్డు  తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.  అదనంగా, అంబులెన్స్ వాహనాలు , వారి సిబ్బంది,  ప్రమాద స్థలాల నుండి గాయపడిన వ్యక్తులను సకాలంలో రక్షించడానికి సరికొత్త టి – టెక్నాలజీని అమలు చేస్తున్నామన్నారు.  న్యూఢిల్లీలో జరిగిన ఫిక్కీ రోడ్ సేఫ్టీ అవార్డ్స్ , 2024 వ సదస్సు  6వ సంచికలో గడ్కరీ  ప్రసంగిస్తూ  . ...  సంవత్సరానికి ఐదు లక్షల

రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలలో లక్షా 50 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ప్రభుత్వ ప్రయత్నాలే కాకుండా ప్రజల ప్రవర్తనలో మార్పుతో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు.

ఎన్ ఎస్ డి

EVE – NTF MEETING

వైద్యులు, వైద్య సిబ్బంది భద్రత కోసం తీసుకుంటున్న తక్షణ చర్యలపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ , ఆరోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర ఈరోజు రాష్ట్ర ముఖ్య కార్యదర్శులు , డిజిపి లతో జరిగిన సమావేశానికి సహ్ అధ్యక్షత వహించారు. ముఖ్యమైన ప్రదేశాలలో సీసీటీవి కెమెరాల ఏర్పాటు, ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల కోసం, పెద్ద ఆసుపత్రులకు 1 -1 -2 హెల్ప్లైన్‌తో అనుసంధానం వంటి భారతీయ న్యాయ సంహిత కింద పునరుద్ధరించిన అంశాలను అమలు పరచాలని హోం కార్యదర్శి అధికారులను కోరారు.

ఎన్ ఎస్ డి

వుమెన్ స్కిల్

కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యం - దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక శాఖ కార్యదర్శి అతుల్

కుమార్ తివారీ అన్నారు. న్యూ ఢిల్లీలో ఈరోజు యువతులు, మహిళల సాధికారతపై జరిగిన అవగాహనా శిబిరంలో మాట్లాడుతూ... మహిళలకు నైపుణ్య అభివృద్ధి ఎంతో అవసరమని అన్నారు. పరిమిత శిక్షణ, విద్య, సామాజిక ఆర్థిక అడ్డంకులు, ఆర్థిక అవకాశాల వంటి సవాళ్ళను పరిష్కరించేందుకు నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక శాఖ , మహిళలు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖలు ఒక ఒప్పందం పై సంతకం చేశాయని చెప్పారు. కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనిల్ మల్లిక్ మాట్లాడుతూ.... పైలట్ ప్రాజెక్టు దశలో దేశంలో 19 రాష్ట్రాల్లో దాదాపు 4 వేల మంది మహిళలకు మూడు నెలల పాటు శిక్షణ ఇస్తారని చెప్పారు. ఎస్ ఎస్ డి

సిఎం స్టాట్యూ

హైదరాబాద్ సచివాలయం ప్రాంగణంలో డిసెంబర్ 9 వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నేత సోనియాగాంధీ జన్మదినం 2009 డిసెంబర్ 9న నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని గుర్తు చెప్పారు. ఈరోజు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ స్థాపనకు పునాది వేసిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పదేళ్ళ పరిపాలనలో 22 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం స్థాపనకు ఒక కోటి రూపాయలు కూడా కేటాయించలేదని విమర్శించారు. ఈ నాటి శంకుస్థాపన వేద పండితుల సలహా మేరకు జరిగిందని

చెప్పారు. దేశ కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ట్యాంక్ బండ్ మీద లేదని అంటూ రేవంత్ రెడ్డి సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. తెలంగాణ సంస్కృతి వారసత్వాలు ప్రతిబింబించే తెలంగాణ తల్లి విగ్రహం స్థాపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ జెన్టియూ లలితకళల కళాశాల ఈ విగ్రహ రూపకల్పన చేసింది.

మిడ్ డే

**JAN-DHAN**

ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సమ్మిళిత పథకం ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఈరోజుతో 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ పథకం కింద ఇప్పటివరకు 53 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు తెరిచారు. ఈ పథకాన్ని విజయవంతం చేసిన లబ్ధిదారులందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆర్థిక చేరికలను పెంచడంలో, కోట్లాది ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువత, అణగారిన వర్గాలకు గౌరవం ఇవ్వడంలో జన్ ధన్ యోజన చాలా ముఖ్యమైనదని ప్రధానమంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్ లో, పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పథకం పేదలను ఆర్థిక స్రవంతిలో కలుపుతోందని, అట్టడుగు వర్గాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. జన్ ధన్-మొబైల్-ఆధార్ నంబర్ త్రివేణి సంగమం సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు వేగంగా, పారదర్శకంగా బదిలీ చేయడానికి, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి వీలు కల్పించిందని ఆమె అన్నారు. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో 67 శాతం ఖాతాలు తెరవగా, మహిళలకు 55 శాతం ఖాతాలు తెరిచినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు.

**NSD**
కవిత రిలైజ్డ్

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో నిందితురాలుగా ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేశాక, ఆమె ఈ సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆమెకు స్వాగతం పలికారు. ఆమె వెంట భర్త, సోదరుడు తారక రామారావు ఉన్నారు. కాగా నిన్న జైలు నుంచి విడుదలైన కవిత ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో బస చేశారు. తన అరెస్టు చట్టవిరుద్ధమని కవిత అంటూ తన అక్రమ అరెస్టు పై రాజకీయంగా, చట్టబద్దంగా పోరాడుతానన్నారు.

డెస్క్

హైడ్రా

తెలంగాణ లో అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు చర్యలను హైదరాబాద్ విపత్తు నిర్వహణ ఆస్తుల పరిరక్షణ సంస్థ హైడ్రా కొనసాగిస్తుందని ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. చెరువుల వెంబడి ఫాంహౌస్ లు కట్టుకున్న అనేక మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు - మురుగు నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి వదులుతున్నారని అన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు విలేకర్లతో ముఖ్యమంత్రి

మాట్లాడుతూ.... చెరువుల ఎఫ్ టి ఎల్ లు, బఫర్ జోన్ల పై  నిర్మించిన ఫాంహౌస్ లనుంచి విడుదల చేసే మురుగు నీటిని ప్రజలు తాగవలిసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఆక్రమణదారులు ఏ పార్టీ వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. కూల్చేసిన మొట్టమొదటి ఫాంహౌస్  కాంగ్రెస్ మాజీ ఎంపీ ఎం ఎం పళ్ళం రాజు దని రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.

ఎస్ డి పి

సమ్మిట్

జాతీయ భౌతిక భద్రతా శిఖరాగ్ర సదస్సు 2024 ఈ నెల 30 వ తేదీ నుంచి హైదరాబాద్ లో జరుగుతుందని హైదరాబాద్ నగర భధ్రతా మండలి హెచ్ సి ఎస్ సి ప్రకటించింది. డిజిటల్ యుగంలో భౌతిక భద్రత పరిణామాత్మక అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి. సురక్షితమైన, భద్రత కలిగిన సమాజం కోసం చైతన్యవంతంగా ఉండాలని ప్రజలకు తెలియజెప్పే లక్ష్యం పై దృష్టి సారిస్తూ ఈ సదస్సు సాగుతుంది. హైదరాబాద్ నగర భద్రతా మండలికి చెందిన అధికారిక లోగో ను నగర పోలీస్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు.

పిఎన్

**DR. S. JAISHANKAR**

ఈరోజు న్యూఢిల్లీలో జరిగే 2వ భారత్-చిలీ జాయింట్ కమిషన్ సమావేశానికి విదేశాంగ మంత్రి డాక్టర్. ఎస్. జైశంకర్, చిలీ విదేశీ వ్యవహారాల శాఖ అల్బెర్టో వాన్ క్లావెరెన్ సహ అధ్యక్షత

వహిస్తారు. క్లావెరెన్ ఈరోజు చిలీ-ఇండియా బిజినెస్ (వ్యవసాయం) సదస్సులో కూడా పాల్గొంటారు. ఆ తరువాత ఆయన ముంబైకి వెళతారు. చిలీ విదేశాంగ మంత్రి నిన్న న్యూఢిల్లీకి విచ్చేసిన సంగతి తెలిసిందే. లాటిన్ అమెరికా ప్రాంతంలో చిలీ భారతదేశానికి కీలక భాగస్వామిగా ఉంది. ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం కోసం నూతన మార్గాలను అన్వేషించడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి మంత్రి క్లావెరెన్ పర్యటన ఇరు పక్షాలకు మంచి అవకాశాన్ని కల్పిస్తోంది.

**NSD**

**EVE NTF-MEETING**

Union Home Secretary Govind Mohan and Health Secretary Apurva Chandra today co-chaired a meeting with State Chief Secretaries and DGPs on immediate steps taken for safety and security of doctors and healthcare professionals. Home Secretary requested the officers to ensure installation of CCTV cameras in blind spots, integration with 112 helpline for health care workers, access control of large hospitals, sharing of revamped position under Bharatiya Nyaya Sanhita in the hospitals with high footfall. Health Secretary Apurva Chandra encouraged the States to come up with innovative ideas and laid emphasis on some of the immediate measures which can be considered to enhance the security and provide safer working environment for healthcare workers. These include joint security audit along with District Collector and DSP and management of District hospitals and Medical Colleges to review any shortfall in existing infrastructure and security arrangements and to take up remedial measures.

**PREZ-KOLKATA INCIDENT**

President Droupadi Murmu today said that the gruesome rape and murder of a doctor in Kolkata has left the nation shocked and urged people to collectively say 'enough is enough.' She said the recent spate of crimes against women should force honest self introspection to uncover the roots of the malaise. The President stated this in a write up shared on her social media platform. She added that she is dismayed and horrified when she came to hear of the incident. President Murmu further said that what is

more depressing is the fact that it was not the only incident of its kind and is part of a series of crimes against women. She added that even as students, doctors and citizens were protesting in Kolkata, criminals remained on the prowl elsewhere.

Highlighting that the victims include even kindergarten girls, she said no civilised society can allow daughters and sisters to be subjected to such atrocities and the nation is bound to be outraged. She also said that the time has come when we as a society need to ask ourselves some difficult questions. She added that the Constitution granted equality to all including women, when it was only an ideal in many parts of the world. The State then created institutions to establish this equality, wherever needed, and promoted it with a series of schemes and initiatives. The President also said that the country owe to its daughters to remove the hurdles from their path of winning the freedom from fear.

**REV. CABINET - FM**

The Union Cabinet has approved a proposal to conduct e-auctions for 730 Private FM channels in 234 new cities. The move aims to boost local content in mother tongue and create new employment opportunities. Briefing media in New Delhi, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the decision will take the FM radio to uncovered tier 2 and tier 3 cities. He said, this project will focus on local talent.

**(Byte - Ashwini Vaishnaw)**

**The estimated reserve price for this auction is over 784 crore rupees. Under this, 32 new private FM channels will be auctioned in Uttar Pradesh, 22 in Andhra Pradesh, 20 in Madhya Pradesh, 19 in Rajasthan, 18 in Bihar, 11 in Maharashtra and Tamil Nadu each, 13 in West Bengal and six private FM channels in Assam. Many of the approved cities are in Aspirational districts and Left Wing Extremism affected areas and will further strengthen government outreach in these areas. It will also create new employment opportunities.**

Union Cabinet has also accorded approval for progressive expansion of the Central Sector Scheme of Agriculture Infrastructure Fund. This will

significantly enhance and strengthen the agricultural infrastructure in the country and support the farming community. The Agriculture Infrastructure Fund was established in 2020 with a corpus of one lakh crore rupees to provide all-around financial support to the farmers.

**BIHAR CONCLAVE**

In Bihar, a two-day International Conference on the legacy of Guru Padmasambhava began at Nava Nalanda Mahavihara in Rajgir today. Delivering inaugural address at function governor of Bihar Rajendra Vishwanath Arlekar said that solutions for all kinds of maladies are available in teachings of Lord Buddha.

Mr. Arlekar said Guru Padmasambhava gave new wings to Buddhism spreading it to terrains of Himalayan region including Tibet, Nepal and Bhutan.

The governor said the two pillars of non-violence and peace in Buddhism are panacea for all kinds of problems. More than 50 scholars and monks from Nepal, Tibet, Srilanka, Bhutan and other countries are taking part in the conclave.

**REV. GADKARI- ROAD SAFETY**

**Minister of Road Transport and Highways Nitin Gadkari today said that the government is taking major steps to reduce the number of road accidents in the country. He said that road audits are being done to find out the cause of accidents, especially on highways. In addition, Ambulance vehicles and their staff are being upgraded with the latest technology to rescue the injured people timely from the accident sites. Mr. Gadkari said this while addressing the 6th edition of FICCI Road Safety Awards and Conclave 2024 in New Delhi.**

In his address, Mr. Gadkari said that five lakh road accidents occur in a year and over one lakh 50 thousand people lost their lives in these accidents in the country. He pointed out that apart from the government's efforts, road accidents can be reduced through change in human behaviour. Mr. Gadkari added that under the Rules of the Road initiative, several awareness programmes are being conducted in education institutions.

The Minister urged stakeholders including industry bodies and education institutes to come forward and contribute to the Road Safety Audit. Our correspondent reports that FICCI Road Safety Awards have been given to Industry bodies, government agencies, NGOs, and individuals to recognise their efforts in fostering a safer road environment. The event aims to celebrate and showcase innovative solutions, exemplary practices, and impactful initiatives that have significantly contributed to reducing road accidents, injuries, and fatalities.

**JITENDRA-JANDHAN**

Union Minister Dr. Jitendra Singh said that the Pradhan Mantri Jan Dhan Yojana has truly been a game-changer in ensuring financial inclusion. In a media interaction, the minister lauded the scheme as a role model of the Prime Minister's visionary leadership. Dr Singh said that the scheme has empowered women in every household and shared that over fifty five percent of Jan Dhan Account holders are women. He further said that it ensured the timely disbursal of PM-Kisan installments and eliminated leakages and pilferages, marking it as one of the biggest financial reforms in India's history. The Minister also pointed out that the scheme has fueled the aspirations of common citizens and has linked each person in the family to formal banking.

The Metro and air services are running normally in the city. Suburban train services have been affected by the strike at various places in Kolkata and adjacent districts. Road traffic was impacted in Nandigram and Alipurdar. In Malda, clashes occurred between TMC and BJP workers over road blockages.  Reports of clashes between BJP and Trinamool Congress supporters are also coming in from Barrackpur railway station of North 24 Parganas district. An incident of firing has been reported from Barrackpur. A BJP leader has been detained by the police at Barrackpur.

The BJP's 12-hour bandh call in Bengal has evoked varied response.